ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రవి మోర్త

విశాలాంధ్ర-యు కొత్తపల్లి: ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా రవి మోర్తని రాష్ట్ర కార్యవర్గం ఎంపిక చేసింది. ఇటీవలే పిఠాపురంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిపై కొత్తపల్లి మండలంలో ఉన్న మాదిగ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, యువత హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ ఆశయాలను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని, ఏబీసీడీ వర్గీకరణ సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు. మాదిగలు రాజకీయంగా బలోపేతం కావాలని ఇయన పిలుపునిచ్చారు.

భాను ప్రకాష్‌రెడ్డికి అభినందన

విశాలాంధ్ర-ముమ్మిడివరం: ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామ సర్పంచ్ మిమ్మితి చిరంజీవి కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన సందర్భంగా అనాతవరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కురసాల శివబాబు స్వగృహం వద్ద ముమ్మిడివరం టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, పెద్దలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. చిక్కాల అంజిబాబు, చిక్కాల పనసయ్య, నడింపల్లి శ్రీనివాసు రాజు, కొరసిక రాము, బుల్లెటి ప్రసాద్, శేక్ విక్రమ్, కే వీరభద్రం, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పిఠాపురం: మండలంలోని రాపర్తిలో జనసేన నాయకులు విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సమక్షంలో భారీ ఎత్తున ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, రక్త పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేశారు. ముందుగా జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్ వీరాంరెడ్డి అమర్ కీర్తి చంటి, జ్యోతుల శ్రీనివాస్, ఎక్స్ సర్పంచ్ గరగ సత్యనందరావు, పిల్లా శివ బొజ్జ గోపీకృష్ణ, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ, గోపి సురేష్, రావుల వీరబాద్రరావు, పిల్లా రమ్య జ్యోతి, జన సైనికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుతో రైతులకు ఇక్కట్లు

విశాలాంధ్ర-అనపర్తి: ఖరీఫ్‌లో సకాలంలో గోదా వరి నీరు అందక సాగు ఆలస్యమై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జగన్ ప్రభు త్వం నాలుగేళ్లుగా రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం రామవరంలోని నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ అనేక కష్టాలు ఓర్చి రైతాంగం ఖరీఫ్ సాగు చేస్తుంటే దాదాపు 7.45 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 6.1 లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారులు చెప్పడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా యూరియా, ఇతర ఎరువుల ధరలు విపరీతంగా పెంచి ప్రభుత్వం రైతుల వద్ద దోచుకుంటుందని విమర్శించారు. తొలకరికి నీరు ఇవ్వలేని ప్రభుత్వం నీటి తీరువా వసూళ్లు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు నేడు నీటి తీరువా వసూలు చేయడం, యూరియా ధరలు పెరగడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తక్షణమే నీటి తీరువా వసూళ్లు ఉపసహరించుకోవాలని రామకృష్ణారెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.

వైభవంగా కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-అనపర్తి: స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదిక ఆవరణలో శ్రీ ఉషా పద్మినీ సమేత సూర్య దేవుని కళ్యాణ మహోత్సవం వందలాది భక్తుల కోలాహలం మధ్య ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని స్వామిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవం తిలకించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో దైవ దర్శనం చేసుకున్నారు.

సత్వర సేవల కోసమే సచివాలయాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రజలకు సత్వర సేవలు అందించడానికే సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. దేవరపల్లి మండలం రామన్నపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో సచివాలయం వల్ల అన్ని రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ సాకారం చేస్తున్నారన్నారు. గ్రామ సర్పంచ్ కూచిపూడి బుల్లారావ్, మాజీ సర్పంచ్ కూచిపూడి వెంకటేశ్వరావు, గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్‌రావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, ఎంపీపీ కేవీకే దుర్గారావు, మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, మాజీ సర్పంచ్ కే వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సత్తి జగదీశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు కే వెంకట సతీష్, మాధవరం వెంకటేశ్వరరావు, కడిమి రాజు తాసిల్దార్ ఎం రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్ రవి కిషోర్, వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, పార్టీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

మన్యం వారి పాలెంలో టీడీపీ మహాశక్తి



విశాలాంధ్ర-జగ్గంపేట: మండలంలోని మన్యం వారి పాలెంలో టీడీపీ మహాశక్తి చైతన్య యాత్రను ఆదివారం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకాల గురించి తెలియజేస్తూ మహిళలతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అప్పలరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు బడుగు బలహీన వర్గాల మహిళలకు నలభై అయిదు సంవత్సరాలకే పింఛను ఇస్తానని అధికారంలోకి వచ్చాక జగన్ మోసం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై మహిళలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. పైడిపాల సూరిబాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, సుంకవిల్లి రాజు, పోట్రు కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పొన్నాడకు సన్మానం

విశాలాంధ్ర-ఉప్పలగుప్తం: టీటీడీ పాలక మండలి సభ్యుడిగా నియమితులైన ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ని అమలాపురం ఎంపీ చింతా అనురాధ సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు. అగ్రిమిషన్ సభ్యుడు జన్నూరి బాబీ, వైసీపీ జిల్లా సెక్రెటరీ నిమ్మకాయల హనుమంతు శ్రీనివాసరావు(అంబిక శ్రీను), అడపా శ్రీను, నల్లా శ్రీను, ఓలేటి పరమేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

విశాలాంధ్ర-కాకినాడ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సమావేశం చెలికాని రామారావు మెమోరియల్ హాల్‌లో యూనియన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షత జరిగినది. ఈ సమావేశానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు కే సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామచంద్రాపురం నియోజకవర్గ సీపీఐ ఇన్‌ఛార్జ్ పెద్దిరెడ్డి రాము కూడా పాల్గొన్నారు. అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల స్థానిక సమస్యల పరిష్కారంలో స్థానిక నాయకత్వం మరిత చొరవతో వ్యవహరించాలని, ముఖ్యంగా నెలవారీ పనిదినాలు (మస్తరు)కు జీతం చెల్లించబడేలా యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల చేతికి అందేవిధంగా చూడాలని పేర్కొన్నారు. సత్తిబాబు రాష్ట్ర స్థాయిలో మునిసిపల్ కార్పొరేషన్లు, వివిధ గ్రేడుల మున్సిపాలిటీలు, నగరపంచాయితీల్లో పనిచేస్తున్న, ఇంజనీరింగ్ మరియు మునిసిపల్ కార్మికులు డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు యొక్క వేతనాలు, అలవెన్సులు, మెడికల్ అలవెన్సులు, అంశాలతో పాటు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ పాదయాత్రలో పారిశుధ్య, పారిశుధ్య ఇతర కార్మికులకు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంట్రాక్టు & అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, వికాస్, బదిలీ కార్మికులను ఆప్కస్‌లో చేర్చి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపి మునిసిపల్ వర్కు యూనియన్ డిమాండ్ చేస్తూ ఈ నెల 22 రాష్ట్ర రాజధాని విజయవాడ నగరంలో డియంఏ ఆఫీసు ముందు మునిసిపల్ కార్మికులు ఏఐటియుసి నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వర్యులు తమహామీలను అమలు చేయాలని కోరారని వివరించారు. సీపీఐ నాయకులు రాము, కార్మిక నాయకులు, రాజు, మాచరయ్య, గోపి, భార్గవ, రాంబాబు, నాగబాబు, కుమార్, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ యూనియన్ సంఘటితం కావాలని ముఖ్యంగా కార్మికులు సభ్యత్వం చెల్లించి పేరు నమోదు చేసుకో వాలని, వారు మాత్రమే లేబర్ డిపార్ట్మెంట్ లెక్కల్లో ఉంటారని అలాకాని వారు లిస్ట్ నుంచి తొలగించి బడతారని ఈవిషయం అసంఘటిత రంగ కార్మికులు అయిన మునిసిపల్, పంచాయతీ కార్మికులకు వివరించాలని సమావేశం చూచించినది. మునిసిపల్ ఉద్యోగులు కార్మికులు తమ డిమాండ్ల సాధన కొరకు సెప్టెంబర్ 9వ తేదీన జిల్లా జనరల్ బాడీ సమావేశం రామచంద్రాపురంలో నిర్వహించి పోరాట కార్యాచరణను ప్రకటించాల్సిఉందని యూనియన్ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అనంతరం రామచంద్రాపురం మునిసిపాలిటీకి తాత్కాలిక కమిటీని కార్యవర్గం ప్రకటించింది. అమలు దాసు మాచరయ్య: కన్వీనర్, సింగం పల్లి అనీల్ కో-కన్వనర్, సంపర సుధ, మీసాల గోపి, బండి సత్యనారాయణలను హెడ్ హక్ కమిటీగా నామినేట్ చేసింది. ఈ మేరకు అధ్యక్షులు గోపాలరావు సోమవారం మునిసిపల్ కమిషనర్ వారికి లెటర్ ఇచ్చి కమిటీని పరిచయం చేయనున్నారు. అనంతరం సుధ వంన సమర్పణతో సమావేశం ముగిసింది.

మసకబారిన క్రీడామైదానం... క్రీడాస్ఫూర్తికి అవరోధం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు రెండేళ్లుగా ఇసుక మేటలు నిల్వ ఉంటున్నాయి. దశాబ్దాల చరిత్ర గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎందరో విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టారు. అలాంటి ఈ క్రీడా మైదానం ఒక పూర్తి కాని ఇండోర్ స్టేడియం, మరో పక్క నాడు నేడు పనుల కోసం నిల్వ ఉంచిన ఇసుక మేటలతో విద్యార్థులు క్రీడలు ఆడుకోవడానికి అడ్డంకిగా మారాయి. దీనితో మండల వ్యాప్తంగా క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇసుక నిల్వలు నాడు నేడుకు వాడడం లేదు అని విద్యార్థులు సైతం ఆరోపిస్తున్నారు. దానికి కారణం ఈ ఇసుక ఖరీదు కన్నా ఎడ్ల బండ్లు పై వస్తున్న ఇసుక తక్కువకు రావడంతో గుత్తేదారులు ఇసుకను వాడడం లేదు. దీనితో ఈ ఇసుక నిల్వలు ఎప్పటికీ అవుతాయో స్పష్టత లేదు. ఏది ఏమైనా అధికారులు, నాయకులు చర్యలు చేపట్టి క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

మెడికల్‌రిప్స్ సంఘటితంగా ఉద్యమించాలి

విశాలాంధ్ర-కాకినాడ: మెడికల్‌రిప్స్ సంఘటితంగా ఉద్యమించి, హక్కులు కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ సి వెంకట్రావు పిలుపు ఇచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక యుటిఎఫ్ హోంలో యూనియన్ కాకినాడ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు ఎంఎ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముందుగా యూనియన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా విశిష్టమైన సేవలు అందించిన అమరజీవి డిపి దూబేకు జోహార్లు అర్పించారు. ఆయన స్మారకంగా "మారిన ఉపాధి పరిస్థితులు-కార్మికుల కర్తవ్యం" అనే అంశంపై వెంకట్రావు ప్రసంగించారు. ముందుతరం నాయకులు ఎన్నో త్యాగాలు చేసి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్‌కు హక్కులు సాధించారని కొనియాడారు. నేటితరం ఆత్మగౌరవంతో విధులు నిర్వహించాలన్నారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, నగర యూనిట్ కార్యదర్శి ఎఆర్‌సి వర్మ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఐక్య ఉద్యమాలకు ప్రాధాన్యత ఇచ్చి హక్కులు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చరణ్, రామకృష్ణ, సతీష్ బాబు, శ్యామ్ కుమార్, వెంకటేష్, అప్పారావు, నరేష్, సత్య శ్రీనివాస్, హుస్సేన్, కిశోర్, అశోక్, సతీష్, ప్రసాద్, అయ్యప్ప, షంసుద్దీన్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం), రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 29వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి మరియు తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపతలపెట్టినట్లు తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షులు పడాల వీరభద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక గోరక్షణపేటలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అరసం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షతన జరుగుతున్న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు రచయితలను, ప్రజా కళాకారులను సత్కరించడం జరుగుతుందని పడాల అన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి, తెలుగు తల్లి చిత్రపటాన్ని, ఆహ్వాన పత్రికలను తూర్పుగోదావరి జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. పృథ్వి ఆవిష్కరించారు. తేతలి సత్య సౌందర్యను తూర్పుగోదావరి జిల్లా అరసం కార్యవర్గ సభ్యురాలుగా నియమిస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అరసం కార్యదర్శి బిహెచ్. వి. రమాదేవి, కార్యవర్గ సభ్యులు లోలభట్టు శ్రీనివాసరాజు, మాదేటి రవి ప్రకాష్, బి. కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్-6 గ్లామర్ బైక్ విడుదల



విశాలాంధ్ర-అమలాపురం: శ్రావణ మాసం సందర్భంగా శ్రీ జయరామ్ మోటార్స్ అమలాపురం హీరో షోరూంలో అమలాపురం ఎమ్మెల్సీ కుడుపుడి సూర్యనారయణరావు చేతుల మీదుగా హీరో గ్లామర్ బైక్స్ లాంచింగ్ చేశారు. అనంతరం షోరూం మేనేజింగ్ పార్టనర్ రాజా మాట్లాడుతూ ఇంతకముందు ఉన్న బిఎస్4 గ్లామర్ బైక్‌లు స్థానే అదే బిఎస్4 మోడల్ మాదిరిగా బిఎస్6 గ్లామర్ బైక్‌ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇది తక్కువ రేటులో ప్రజలు మెచ్చే విధంగా కంపెనీ తయారు చేసిందని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు 9246635123ను సంప్రదించాలని కోరారు. మొదటి డెలివరీ పెట్టా అప్పారావు, రెండో డెలివరీ పాలేపు నారాయణరావు ఇచ్చినట్లు ఎండి వంకాయల రాజా పురుషోత్తం తెలిపారు.

పర్యాటకుల్ని ఆకట్టుకున్న సంగీతం

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ బీచ్ సమీపంలో ఉన్న శిల్పారామం వారి ఆధ్వర్యంలో బాలభవన్ కాకినాడ విద్యార్థులు సంగీత కార్యక్రమం ఆదివారం సాయంత్రం 5గం.లకి బాలభవన్ పర్యవేక్షకురాలు శారద నిర్వహణలో గాత్రం, వయోలిన్, మృదంగ విన్యాసాలు ప్రేక్షకులకు వీనుల విందుగా జరిగింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు అందరూ హుషారుగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు అందరికి శిల్పారామం ఏఓ ప్రకాష్ మేమేంటోలు, సర్టిఫికెట్స్ అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందేలా చర్యలు

విశాలాంధ్ర-గోకవరం: గ్రామీణ ప్రాంత ప్రజల్లో భక్తి భావం పెంపొందించే విధంగా దేవదాయ శాఖ వివిధ దశల్లో కార్యచరణ రూపొందించి, అమలు చేస్తున్నామని రమేష్ బాబు అన్నారు. ఆదివారం మండలంలోని గుమ్మళ్ళదొడ్డి శ్రీరామగిరి క్షేత్రంపై దేవాదాయ శాఖ, అన్నవరం దేవస్థానం సిబ్బంది, గుమ్మళ్లదొడ్డి గ్రామస్తుల సంయుక్త కార్యాచరణలో సామూహిక సత్యదేవుని వ్రత కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 140 దంపతులతో సత్యదేవుని పూజా వ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజల్లో భక్తి భావం పెంపొందించి, తద్వారా ప్రతి ఒక్కరూ మనశ్శాంతిని కలిగి ఉండాలని సదుద్దేశంతో ప్రచార రథం ద్వారా దైవ భావం పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నెల రోజులపాటు ఈ ప్రచార రథం జిల్లాలోని పలు ప్రాంతాలకు వెళ్లి, అన్నవరం సత్యదేవుని దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ఆలయాల అభివృద్ధికి స్థానికుల సహాయ సహకారాలు అత్యంత అవసరం అన్నారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన దంపతులకు సత్యదేవుని ప్రతిమ, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి చెందిన యువకులు, మహిళలు పాల్గొన్నారు.

అమిత్‌షాకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-గన్నవరం: కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటనకై ఆదివారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టు చేరుకున్నారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కేంద్ర హోంమంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. గుంటూరు ఐజి జి.పాలరాజు, కృష్ణా జిల్లా ఎస్పీ పి జాషువా, విమానాశ్రయ ఇన్‌ఛార్జి డైరెక్టర్ పి.వి.రామారావు తదితరులు కేంద్ర హోంమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం కేంద్ర హోం మంత్రి బిఎస్ఎఫ్ హెలికాప్టర్‌లో ఖమ్మం బయలుదేరి వెళ్లారు.

దుర్గగుడి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దుర్గగుడి మహామండపంలోని అన్నదానం విభాగాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆదివారం పరిశీలించారు. మహామండపం రెండో అంతస్తులోని అన్నదానం హాలులో అన్న ప్రసాదములోని వంటకములను పరిశీలించారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తులతో మాట్లాడి పదార్థాల రుచి, తదితరములు అడిగి తెలుసుకున్నారు. వారు సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులందరూ అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించే విధముగా చూడాలని, మరింత రుచిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహామండపంలోని 2,3 అంతస్తులలో క్యూలైన్లు, ఇతర ప్రదేశములు పరిశీలించి శానిటేషన్ విభాగం ఈ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

అమ్మవారిని సన్నిధిలో పొలిశెట్టి నవీన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి అమ్మవారిని సినీ నటుడు పొలిశెట్టి నవీన్ ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు. వారు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. తన ప్రతి చిత్రం విడుదలకు ముందు అమ్మవారిని దర్శించుకోవటం అలవాటన్నారు. సెప్టెంబర్ 7న మిస్‌శెట్టి, మిస్టర్ పొలిశెట్టి చిత్రం విడుదల అవుతుందన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

డిప్యూటీ కలెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర-అమలాపురం: గ్రూప్ వన్‌లో 5వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా అర్హత సాధించిన అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి కుమారుడు భానుప్రకాష్ రెడ్డిని సర్పంచ్ చిరంజీవిని, పలువురు సర్పంచ్‌లు కలిసి అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రూప్ వన్‌లో ఐదో ర్యాంకు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఈ డిప్యూటీ కలెక్టర్ సాధించడంలో సర్పంచ్ చిరంజీవి కృషి చేశారన్నారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర నాయకులు పెనుమాల సునీత, ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్, రేలంగి దుర్గారావు, పెయిల రాజ్‌కుమార్, గంగుమల్ల ఏసుబాబు, గుర్రం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సరైన శిక్షణ ఇస్తే మహిళలు ముందుంటారు

విశాలాంధ్ర-ఆత్రేయపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, శారీ పెయింటింగ్, కంప్యూటర్ వంటి స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణా తరగతులను ప్రముఖ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ దొమ్మేటి శారదా లక్ష్మీ కుమారి ప్రారంభించారు. మహిళలకు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చారు. అనూస్ సంస్థ అధ్యక్షురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో శ్యామ్ జాదూగర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈఎన్‌టీ వైద్యుల సమ్మేళనం

విశాలాంధ్ర-రాజమహేంద్రవరంరూరల్: స్థానిక కోరుకొండ రోడ్‌లోని అంజన వైద్యాలయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో లైవ్ సర్జికల్ వర్క్ షాప్ ఆదివారం నిర్వహించారు. బెంగళూరుకు చెందిన ప్రఖ్యాత వైద్యుడు స్కల్ బేస్ సర్జన్ డా. గౌరవ్ మెడికరీచె ఇద్దరు రోగులకు మెదడు నుంచి ముక్కులోకి నీరు కారడాన్ని శస్త్ర చికిత్స ద్వారా నిరూపించారు. అలానే గుంటూరుకు చెందిన ప్రముఖ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ వై. సుబ్బారాయుడు పుట్టుకతో చెవిటి, మూగ పిల్లవానికి రెండు చెవులకు ఒకేసారి కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చారు. ఈ సదస్సుకు సుమారు 75 మంది ఈఎన్‌టీ వైద్యులు రిజిస్టర్ చేసుకున్నారు. చాలా మంది ఆన్‌లైన్‌లో ఫాలో అయ్యారు. ఆపరేషన్లు అన్నీ సత్ఫలితాలు ఇస్తాయని, ఇలాంటి సదస్సు విజయవంతమైనందుకు అంజన వైద్యాలయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డా॥ డి.ఎస్. అరుణ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

31న రవళి స్పిన్నర్స్ విస్తరణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెరవలి: తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, ఖండవల్లిలోని రవళి స్పిన్నర్స్ విస్తరణ పనులకు ఆగస్టు 31వ తేదీ గురువారం సీఎం జగన్ వర్చువల్ విధానంలో శ్రీకారం చుట్టనున్నారని తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తెలిపారు. ఆదివారం ఆయన ఆర్డిఓ మల్లిబాబు తహసిల్దార్ టీ రాజరాజేశ్వరితో కలిసి రవళి స్పిన్నర్స్ ఆవరణలో శంకుస్థాపన చేసే స్థలాన్ని, సమావేశ మందిరాన్ని పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పరిశ్రమ విస్తరణ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతమందికి ఉపాధి వస్తుందనే విషయాలపై జేసీ ఆరా తీశారు.

కాశీ కావిడి యాత్ర

విశాలాంధ్ర-జగ్గంపేట: జగ్గంపేటలో మార్వాడీల ఆధ్వర్యంలో కాశీ కావిడి యాత్ర నిర్వహించారు. జగ్గంపేట విష్ణాలయంలో మార్వాడీల కుటుంబ సభ్యులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కాశీ కావెళ్ల మోసుకుంటూ పాదయాత్రను విష్ణాలయం నుండి గండేపల్లి మండలం ఉప్పలపాడు శివాలయం వరకు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమాజ జన జాగరణ కరపత్రాలను విడుదల చేశారు. శ్రావణమాసంలో విష్ణుమూర్తిని, పరమశివుని అనుసంధానం చేస్తూ ఈ కాశీ కావిడి యాత్ర నిర్వహిస్తున్నామని, ప్రపంచ మానవాళిని తమ వ్యాపారాలకు సహకరిస్తున్న జగ్గంపేట ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఈ యాత్ర చేస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కుటుంబ ప్రబోధన్ ఖండవల్లి సూర్యనారాయణ, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి దాట్ల కృష్ణ వర్మ, ఆర్ఎస్ఎస్ జగ్గంపేట ఖండ ప్రముఖ్ పాబోలు స్వామి, మోతిలాల్ మాలి, అంచారా మాలి, భారత్ మాలి, చునీ లాల్మాలి, చంక్లారాం చౌదరి, జిత్తు, దిక్మా రంజి, తేజ రాంజీ, బేరా రామ్, విర్మారాం రామ్, సురేష్ మాలి, మార్వాడీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలిచ్చిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-సీతానగరం: ఇంటి ఇంటికి సంక్షేమ పథకాలు అం దించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో గల రాపాక, నల్గొండ గ్రామ పంచా యతీలలో ఆదివారం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గడప గడపకూ నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నయా అని అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ దేశంలో ప్రజల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని దానికి కారణం సమర్థవతమైన సీఎం జగన్మోహన్ రెడ్డినే కారణం అని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ప్రజలు జరిగిన మంచిని చూసి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పిచుకుల రవి కుమార్, పిచుకుల విజయ్ కుమార్, కార్యదర్శి సాయి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భక్తులతో కోటసత్తెమ్మ ఆలయం కిటకిట

విశాలాంధ్ర-నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం లో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అమ్మావారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, విశేష పూజలు నిర్వహించారని ఆలయ కార్యనిర్వాహణధికారి బళ్ల నీలకంఠం(శివ) ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల దర్శనార్థమై అమ్మవారికి ప్రత్యేక పూలలంకరణ చేశారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మ వారికీ భక్తుల ద్వార దర్శనం రూ 23,660లు, అన్నదానం రూ 11,561 ప్రసాదం వలన రూ21,725లు, ఇతరటికెట్స్ రూ 78,570లు, మొత్తము రూ 1,35,516లు ఆదాయంగా లభించినట్లు నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, అయినీడి వెంకట కృష్ణ, ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారని బళ్ల నీలకంఠం తెలిపారు.